జనగామ డీసీపీగా బీ రాజమహేంద్ర నాయక్

రాజమహేంద్రనాయక్

జనగామ చౌరస్తా, జూన్ 17 : జనగామ డీసీపీగా బీ రాజమహేంద్రనాయక్‌ను నియమిస్తూ సోమవారం డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న పీ సీతారాంను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. నూతన డీసీపీగా జిల్లాకు వస్తున్న రాజమహేంద్రనాయక్ 2010 గ్రూపు-1 అధికారి. ఆయన వరంగల్ ఉమ్మడి జిల్లాకు సుపరిచితులు. తొలుత వరంగల్ సీసీఎస్ ఏసీపీగా విధులు నిర్వర్తించారు. అనంతరం ములుగు, మహబూబాబాద్‌లో డీఎస్పీగా, పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీగా పని చేశారు. పదోన్నతిపై కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ (నాన్ క్యాడర్)గా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. తాజాగా సోమవారం జరిగిన పోలీసుశాఖ బదిలీల్లో జనగామ డీసీపీగా రాజమహేంద్రనాయక్ నియమితులయ్యారు.

ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి

పాలకుర్తిలో విద్యుత్ వినియోగదారులకు ఆన్‌లైన్ బిల్లులు ఇస్తున్న విద్యుత్ సిబ్బంది

పాలకుర్తి, జూన్ 17: విద్యుత్ శాఖలో మాన్యువల్ బిల్లులకు స్వస్తి పలికి ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నట్లు ట్రాన్స్‌కో లైన్‌మెన్ రమేశ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఫోర్‌మెన్ వీర్యానాయక్‌తో కలిసి విద్యుత్ బిల్లుల కలెక్షన్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను ఫోన్ ద్వారా తెలుసుకుని పరిష్కరించడంతోపాటు ఆన్‌లైన్‌లో బిల్లులను చెల్లించవచ్చన్నారు. నూతనంగా లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా ఐడీలు అందించి ప్రింట్లు ఇస్తారని ఆయన వివరించారు. మాన్యువల్‌లో ఇచ్చే రసీదులతో తప్పులు జరిగే అవకాశం ఉందని, ప్రస్తుతం మొబైల్ పేమెంట్ విధానంతో అవకతవలకు ఆస్కారం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఫీ లక్ష్మణ్, సోమన్న సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే

బచ్చన్నపేట, జూన్ 17 : మండలంలోని అన్ని గ్రామాల్లో మిషన్‌భగీరథ సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నది. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, వీవోఏలు, ఫీల్డు అసిస్టెంట్లు ప్రతి రోజు సర్వేలో పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధా ర్ కార్డు, ఇంటి, నల్లా ఫొటోలు తీస్తూ సర్వేను కొనసాగిస్తున్నారు. ఎంపీడీవో రఘురామకృష్ణ మిషన్‌భగీరథ సర్వేను పర్యవేక్షిస్తున్నారు. సర్వేకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రతి రోజూ ఉదయం, సా యంత్రం విధిగా సర్వే నిర్వహిం చాలని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని ఎంపీడీవో రఘురామ కృష్ణ ఆదేశించారు.

కేయూ పీఎస్ నుంచి విడుదలై వస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

'అక్రమ కేసులకు భయపడేది లేదు'

నయీంనగర్/హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : సీఎం రేవంత్‌రెడ్డి పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అన్నారు. కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం(బీఆర్ఎస్వీ) ఆధ్వర్యంలో జూన్ 1న నిరసన కార్యక్రమం చేపట్టగా, పోలీసులు తనతో పాటు బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి వీరస్వామిపై అక్రమంగా కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, సొంత పూచికత్తుపై విడుదల చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యయుతంగా చేసిన నిరసనకు కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం హేమమైన చర్య అని అన్నారు. కాగా, విద్యార్థి నాయకులకు బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు శ్రీరాం కిరణ్‌కుమార్, పటేల్ మద్దతుగా నిలిచారు.

చెరువులో మునిగి ఒకరి మృతి

గీసుగొండ, జూన్ 17: గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ దూపకుంట చెరువులో ఈతకు వెళ్లిన ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కరీమాబాద్‌కు చెందిన ఆకుల ప్రభాకర్(59) తన కుమారుడు కోటేశ్వర్‌తో కలిసి సోమవారం ఈత కొట్టడానికి దుపకుంట గ్రామ శివారులోని చెరువు వద్దకు వచ్చాడు. ముందుగా చెరువులో దిగిన ప్రభాకర్ మళ్లీ పైకి రాక పోవడంతో కట్టపై ఉన్న కోటేశ్వర్ 100 డయల్ చేశాడు. దీంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని చెరువులో మునిగిపోయిన ప్రభాకర్‌ను బయటకు తీశారు. వెంటనే కుమారుడు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కోటేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

కొనసాగుతున్న గుడిసెవాసుల ఆందోళన

బచ్చన్నపేట, జూన్ 17 : మండల కేంద్రంలోని గోపాల్‌నగర్‌లో గుడిసె వాసుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం సైతం మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 174లో గుడిసెలు వేశారు. సీపీఎం నేతృత్వంలో కొనసాగుతున్న ఈ గుడిసెల ఏర్పాటు ప్రక్రియ మరింత కొనసాగుతున్నది. రెవెన్యూ అధికారులు, పోలీసులు అటు వైపు రాక పోవడంతో కర్రలు పాతి పకడ్బందీగా గుడిసెలు వేస్తున్నారు. సీపీఎం నాయకులు చుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేశ్, పర్వతం నర్సింహులు ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి ఎనిమిది ఎకరాల్లో పేదలతో గుడిసెలు వేయిస్తున్నారు. దీంతో రాత్రి పూట కూడ పేదలు గుడిసెల్లోనే ఉంటున్నారు. ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పలువురు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

EDUCATION

★ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్; డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

జనగామలోని ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లింలు


దేవరుప్పులలోని ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు

స్టేషన్ ఘన్‌పూర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

భక్తిశ్రద్ధలతో బక్రీద్..

• ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లింల ప్రార్థనలు • పేదలకు దాన ధర్మాలు • శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

జనగామ, జూన్ 17 (నమస్తే తెలంగాణ) : ముస్లింల పవిత్ర పండుగ ఈద్-ఉల్ జుహా (బక్రీద్)ను సోమవారం జిల్లాలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా ఈద్గాలు, మసీదు ల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రహదారిలోని పెద్ద ఈద్గా మైదానంలో ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం మార్గంలో ఉన్న దర్గాలో నిర్వహించిన కార్యక్రమంలో మత పెద్దలు బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఖుర్బానీ పంపిణీ చేశారు. రైల్వే స్టేషన్, మున్సిపల్, బస్టాండ్ ప్రాంతాల్లోని మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వానా బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, డీసీపీ సీతారాం, పలు పార్టీల నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ వేడుకల్లో మసిఉర్ రెహమాన్, ముజీబ్, ఎండీ అన్వర్, ఇమాం, షకీల్, అజారుద్దీన్, షరీఫ్, ఇక్బాల్, అక్తర్, జమాల్ షరీఫ్, కదీర్, ఫారుక్, మాజీద్, అబ్దుల్ నబీ, జబ్బార్, ఖాదర్, ఇమామ్, జహంగీర్, ఫర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.


ఆలింపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

పాలకుర్తిలో బక్రీద్ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండల కేంద్రంతోపాటు ఖిలాషాపురం, ఫత్తేషాపూర్, కంచనపల్లిలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. పిల్లల నుంచి పెద్దల వరకు నూతన వస్త్రాలు ధరించి మసీదుల వద్ద కలుసుకోవడంతో సందడి నెలకొంది. మత గురువు రిజ్వాన్ అహ్మద్ బక్రీద్ ప్రాముఖ్యతను తెలిపి అల్లా బోధనలను వివరించారు. జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, మారుజోడు రాంబాబు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే బషీరుద్దీన్, మహ్మద్ రఫీ, మహ్మద్ బాసు,నవాబు, మహ్మద్ దస్తగిరి, అబ్బాస్, నబీ, సాధిక్, అజ్మత్, ఉస్మాన్, షబ్బీర్, సర్వర్ మియా, యాకూబ్‌పాషా పాల్గొన్నారు

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ముస్లిం మత గురువులు బక్రీద్ సందేశాన్ని వివరించారు. అనంతరం అల్లా బోధనలు వినిపించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు అలీమొద్దీన్, జుబేర్, రఫీ, లల్లూ, పయాజ్, రజాక్, అంజార్, జిలానీ, షబ్బీర్, హైమద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : బక్రీద్ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలింపూర్‌లో ఎంపీటీసీ మసూద్ నేతృత్వంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. చిన్న రామన్‌చర్లలో మాజీ సర్పంచ్ ఖలీల్‌బేగంఆజాం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, దస్తగిరి, జావీద్, అజీం, గౌస్, బషీర్, ఖాజా, నజీర్, ఎక్బాల్, నన్నెసాబ్, మగ్బూల్, వసీం, నూర్‌మియా, యూసూఫ్, షాబొద్దీన్, పాషా, సద్దాం, జహంగీర్, ఆజాం పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండల కేంద్రతోపాటు పలు గ్రామాల్లోని మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు అలయ్‌బలయ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ అఫ్జల్‌మియా, అన్వర్, యూసుఫ్, బాషుమియా, గౌస్‌మియా, ఇనూస్, ఆబిద్, అజ్జూ, జలీల్ ,రియాజ్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల కేంద్రంతోపాటు కామారెడ్డిగూడెం బస్టాండ్ వద్దనున్న ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువు ఇనాయత్ రసూల్ అల్లా బోధనలు వినిపించారు. దాదాసాహెబ్ కాలనీ, పెదమడూరు, కోలుకొండ, చినమడూరు, నీర్మాలలోని మసీదుల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. అనంతరం పేదలకు దానధర్మాలు చేసి వారి ఇళ్లలో సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మహ్మద్ రసూల్, జాకీర్, మహ్మద్ ఖాసీం, అఫ్జల్, ఖాజా నసీరుద్దీర్, అబ్దుల్లా, ఇమాం, ఖలీల్ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : మండలంలోని మసీదులు, ఈద్గాల వద్ద బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు జరుపుకున్నారు. ఉదయమే ముస్లిం మతపెద్దలతో కలిసి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందరిని చల్లగా చూడాలని అల్లాను వేడుకున్నారు. హిందువులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని ముస్లింలు బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఈద్గాలు, మసీదుల వద్దకెళ్లి ప్రార్థనలు చేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అలయ్‌బలయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య స్టేషన్‌ఘన్‌పూర్‌తోపాటు ఆయా గ్రామాల్లో ముస్లింలను కలిసి మసీదుల వద్ద ప్రార్థనలు చేశారు. మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని రాజయ్య వివరించారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంతోపాటు తమ్మడపల్లి(జీ), సూరారం, హిమ్మత్‌నగర్, ఉప్పుగల్లు, కూనూరులోని మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహమ్మద్ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరిస్తూ బక్రీద్ పండుగను జరుపుకున్నారు. జఫర్‌గఢ్‌లోని జామా మసీదులో ప్రార్థనలు చేసిన అనంతరం శివారులోని ఈద్గా వద్దకు చేరుకున్నారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుని అలయ్‌బలయ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాజా మోహినొద్దీన్, ఎండీ నజీర్, ఎండీ ముజీబ్, ఎండీ అజీం, అబీబ్‌ఖాన్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తిరూరల్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బక్రీద్ వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ సెల్ నాయకుడు ఎండీ యాకూబ్ ఆధ్వర్యంలో తేనేటి విందు నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార్‌స్వామి గౌడ్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకంగా బక్రీద్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ విజయేందర్‌రెడ్డి, కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేశ్‌నాయక్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తాం

ట్రాన్స్‌కో స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్ నాయక్

స్టేషన్‌ఘన్‌పూర్‌లో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న హుస్సేన్ నాయక్


దేవరుప్పలలో వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈ సుధాకర్

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 17 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి శాఖాపరంగా కృషి చేస్తున్నట్లు ట్రాన్స్‌కో స్టేషన్ ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈఆర్‌వో, సెక్షన్ కార్యాలయంలో, డివిజనల్, సబ్ డివినల్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు, ఎస్ఈ 3 నుంచి 5 గంటల వరకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రజావాణిలో 20 దరఖాస్తులు వచ్చాయని హుస్సేన్‌నాయక్ వివరించారు. దరఖాస్తు చేసిన వారు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. బిల్లింగ్, మీటర్ మార్చడం, పేరు మార్చడం వంటి సమస్యలను ప్రజావాణి ద్వారా వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. ప్రజావాణిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని హుస్సేన్‌నాయక్ కోరారు.

విద్యుత్ ప్రజావాణిపై విస్తృత ప్రచారం

దేవరుప్పుల : విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు విద్యుత్ ప్రజావాణిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తామని ట్రాన్స్‌కో అధికారులు హామీ ఇచ్చారు. సోమవారం దేవరుప్పులలో ఏఈ సుధాకర్, సింగరాజుపల్లి రాజవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో విద్యుత్ ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. విద్యుత్ బిల్లింగ్ పేపర్లో అడ్రస్ మార్చాలని దేవరుప్పులలో వినియోదారుడు కోరగా, సింగరాజుపల్లిలో కరెంటు బిల్లులు అదనంగా వస్తున్నాయని మరొకరు తెలిపారు. దీనిపై ఏఈలు స్పందిస్తూ విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇది మొదటి ప్రజావాణి కావడంతో వినియోగదారులు తక్కువ మంది వచ్చారని, వచ్చే సోమవారం విస్తృతంగా ప్రచారం చేసి వినియోగారుల సమస్యలు తెలుసుకుంటామన్నారు. అన్ని కేటగిరీల వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

భరతనాట్యంలో పాలకుర్తి చిన్నారుల ప్రతిభ

హైదరాబాద్‌లో నృత్య ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

పాలకుర్తి, జూన్17: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్రస్థాయి భరతనాట్య ప్రదర్శనలో మండల కేంద్రానికి చెందిన ఆర్యన్ శాస్త్ర డాన్స్ స్కూల్ నిర్వాహకురాలు పాము సౌమ్య ఆధ్వర్యంలో చిన్నారులు నృత్యాన్ని ప్రదర్శించారు. వీరిలో రామగిరి హారిక, యస్మిత, లక్ష్మీ, ప్రియ, నీలామృత, యశ్విత, ఉద్విక్త ప్రతిభ కనబర్చారు. గురువుల శిక్షణలో చిన్నారులు నేర్చుకున్న ప్రదర్శించిన భరతనాట్యం చూపరులను అలరించింది. దీంతో సభకు హాజరైన అతిథులు చిన్నారుల ప్రతిభను ప్రత్యే కంగా అభినందించారు.

వేయిస్తంభాల ఆలయంలో భక్తుల రద్దీ

ఆలయంలో స్వామి వారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో సోమవారం ఉత్తిష్ఠ గణపతికి క్షీరాభిషేకం, గరకపూజ నిర్వహించారు. రుద్రేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకం చేసి, మహానివేదన, నీరాజన మంత్రపుష్పాలు నిర్వర్తించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సెలవు దినం కావడంతో వేలాది మంది భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. స్వామివారిని దర్శించుకున్న వారిలో జిల్లా కోర్టు న్యాయవాదులు, పోలీసు అధికారులు ఉన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటయ్య భక్తులకు ఇబ్బంది కలుగకుండా తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించారు.

మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులపై కేసు నమోదు

జనగామ రూరల్, జూన్ 17 : గ్రామ పంచాయతీ కార్యదర్శి సాంబయ్య ఫిర్యాదు మేరకు మాజీ ఎంపీపీ బైరగోని యాదగిరిగౌడ్ కుటుంబంపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సృజన్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని ఎర్రగోల్లపహాడ్‌లో వారసత్వ ఆస్తి విషయంలో ఇంటి నిర్మాణం సమస్యపై వీరి తమ్ముడు బైరగోని శ్రీహరితో గొడవలు జరుగుతున్నాయి. శ్రీహరి హైకోర్టు నుంచి స్టేఆర్డర్ తెచ్చుకున్నారు. అయినా యాదగిరిగౌడ్ ఇంటి నిర్మాణ పనులు కొనసాగిస్తుండడంతో ఆదివారం గ్రామ కార్యదర్శి సాంబయ్య పనులు ఆపాలని కోరారు. దీంతో యాదగిరిగౌడ్ భార్య కళావతి తనను చీపురుతో కొట్టిందని సాంబయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరిగౌడ్ కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశామని ఎస్సై సృజన్ తెలిపారు.

యూటీఎఫ్‌కు రాజు రాజీనామా

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 17 : యూటీఎఫ్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు గజ్జెల్లి రాజు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లలో 2022 ముందు అప్‌గ్రేడ్‌కు ముందు సీనియార్టీ ప్రకారం భర్తీ చేస్తే న్యాయం జరిగేదన్నారు. సీనియర్ ఎస్జీటీలకు ప్రమోషన్లలో అన్యాయం అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రాజు తెలిపారు. దీంతో యూటీఎఫ్ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : సివిల్స్‌లో ఉచిత శిక్షణకు సంబంధించి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకుడు జగన్‌మోహన్ తెలిపారు. http://tsstudycircle.co.inలో వచ్చేనెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, జూలై 27న ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌లో సి విల్స్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి, భోజనంతో కూడిన శిక్షణ ఇస్తామన్నారు.

జీరో ప్రమాదాల సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి : ఎన్పీడీసీఎల్ సీఎండీ

పరకాల, జూన్ 17 : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌ను జీరో ప్రమాదాల సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా పరకాల సబ్ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సబ్ స్టేషన్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ.. వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ద్వారా విద్యుత్ వినియోగదారులకు ఉద్యోగులు మరింత చేరువ అవుతారన్నారు. డివిజనల్, సబ్‌డివిజనల్, ఈఆర్‌వో, సెక్షన్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హనుమకొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ, డీఈ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.


జనగామలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

త్యాగానికి ప్రతీక బక్రీద్ : కలెక్టర్

జనగామ చౌరస్తా, జూన్ 17 : త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని ఏక్ మినార్ మక్కామసీదుతో పాటు గుండ్లగడ్డ, గిర్నిగడ్డ, అంబేద్కర్‌నగర్, హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఈద్గాలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమి